


www.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 24 (కాంప్లిమెంటరీ కాపీ) | శుక్రవారం | 03.05.2024


# మోడీ మూడోసారి ప్రధాని కావాలి

- దేశం కోసం.. ధర్మం కోసం బీజేపీకి ఓటేయండి
- భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య



**జనగామ, మన చౌరాస్తా :**

దేశం కోసం, ధర్మం కోసం.. నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావాలని ఇందుకు ప్రజలంతా బీజేపీకి ఓటేయాలని భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కోరారు. గురువారం జనగామ నెహ్రూ పార్కు నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీలో బూరతో పాటు కామరెడ్డి ఎమ్మెల్యే టి.వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్నర్ మీటింగ్‌లో వారు ఈ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని గౌరవించి, తన ప్రాణాలు ఉన్నంత వరకు దానిని రక్షి స్తానని ప్రధాని మోడీ ప్రకటించారని తెలిపారు. ఇక సీఎం రేవంత్‌రెడ్డి హోమంత్రి అమిత్ షా వ్యాఖ్యలను వక్రీకరించారని ఆరోపించారు. కాంగ్రెస్ దొంగ



హామీలతో గద్దెనెక్కిందని మండిపడ్డారు. ఢిల్లీలో మోడీ, భువనగిరిలో బూర కోసం బీజేపీకి ఓటు వేయాలని ఈ సందర్భంగా కోరారు. అంతకుముందు జిల్లాలోని తరిగొప్పుల, నర్మెట మండలాల్లో బూర నర్సయ్య గౌడ్ ప్రచారం నిర్వహించారు.

### ఇంటింటి ప్రచారం..

భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య మద్దతుగా జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్తా 26, 27 వార్డులో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిచంద్ర గుప్తా మాట్లాడుతూ మోడీ పరిపాలన 370 ఆర్టికల్, పెద్ద నోట్ల రద్దు, రామ మందిరం, త్రిబుల్ తలాక్, ఎయిర్పోర్ట్స్ రైల్వే ఆధునికరణ, నేషనల్ హైవేస్ ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. రాబోయే కాలంలో మరింత అభివృద్ధి చెందాలంటే కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మోడీ ప్రధానిని చేయాలని కోరారు. కార్యక్రమంలో కాసుల సంతోష్, ఎర్రం ప్రసాద్, సంపత్, బీజేపీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా గెలిపించాలి

2




ఎమ్మెల్సీ ఉపఎన్నిక

## నోటిఫికేషన్

2

- 9వ తేదీ వరకు నామినేషన్లు, 27న పోలింగ్



దేశ సంపదను బిలీనియర్లకు

3

## దోచి పెట్టిన మోడీ

- ప్రొఫెసర్ వెంకటనారాయణ



ఎన్నికల ఏర్పాట్లు

3

## పక్కాగా ఉండాలి

- ఈవీఎంలను పరిశీలించిన కలెక్టర్

General News

# ఎన్నికల విధుల్లో పాదర్శకంగా ఉండాలి

- **సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్**



**జనగామ, మన చౌరాస్తా :** పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ తెలిపారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసిపాల్గొనగా, జనగామ సమీకృత కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పాల్గొన్నారు. పోటీలో ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు చేరుకున్నాయని, ఈవిఎం బ్యాలెట్ యూనిట్ల ఎఫ్ఎల్సీ, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, హోమ్ ఓటింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం మే 8 నాటికి పూర్తి చేయాలని, హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలను పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియజేయాలని ఆయన సూచించారు. లోక్ సభ ఎన్నికల పోలింగ్ కంటే ముందుగానే వంద శాతం ఓటర్ సమాచార స్లిప్పులు ప్రతి ఒక్క ఓటర్ కు అందేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రం లొకేషన్ ఓటర్లకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కేంద్రం వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఆహారం, ఇతర వసతులు కల్పించాలని అన్నారు. సకాలంలో పోలింగ్ ప్రారంభం కావాలని, పోలింగ్ కంటే ముందు మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సిబ్బందికి పూర్తి స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సెక్టార్ అధికారులు విజయవంతంగా పోలింగ్ నిర్వహించడంలో కీలక పాత్ర పోషించాలని, ఈవీఎం యంత్రాలు పనిచేయని పక్షంలో నూతన ఈవిఎం యంత్రం ఏర్పాటు చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై సెక్టార్ అధికారులకు పూర్తిస్థాయిలో శిక్షణ అందజేయాలని తెలిపారు. పోలింగ్ రోజున జిల్లా కేంద్రాలలో నిపుణులైన అధికారులచే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ తేది దగ్గరపడుతున్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, సి విజిల్ యాప్ వినియోగంపై ప్రజలు విస్తృత ప్రచారం కల్పించాలని, పోలింగ్ శాతం పెరిగే విధంగా ఓటరు లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సైలెన్స్ పీరియడ్ లో ఎటువంటి డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్, వీడియో సర్వేలెన్స్, అకౌంటింగ్ బృందాలు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా చూడాలని అన్నారు. ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ ప్రక్రియను 77శాతం పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. ఓటర్ గుర్తింపు కార్డు (ఎపిక్) లను 4500 ముద్రించడం జరిగిందని పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. సి విజిల్ ద్వారా వస్తున్న ప్రతి ఫిర్యాదును పరిష్కరిస్తున్నామని అదేవిధంగా 1950 కాల్ సెంటర్ వస్తున్న కాల్స్ కు సమాచారం అందిస్తున్నామన్నారు. మే 3వ తేదీ నుంచి జరుగనున్న పోస్టల్ బ్యాలెట్ స్వీకరణ, హోం ఓటింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.



# గడపగడపకు కాంగ్రెస్

**స్టేషన్ ఘన్ పూర్, మన చౌరాస్తా :** ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు ఆ పార్టీ గత మూడు రోజులుగా మండలంలో గడపగడపకు కాంగ్రెస్ పేరుతో విస్తృత ప్రచారం చేస్తుంది. ఆ పార్టీ జిల్లా నాయకుడు బెల్డ వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డిల ఆధ్వర్యంలో స్టేషన్ ఘన్ పూర్ మండలంలో గత మూడు రోజులుగా 100 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఐదు గ్యారంటీలను ఇంటింట వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యం గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని గ్రామ గ్రామాన బూత్ కమిటీ సభ్యులు కడియం కావ్య గెలుపు కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఇప్పగూడెం తాటికొండ చాగల్లు రంగరాయ గూడెం, తానేదార పల్లి, విశ్వనాధపురం, ఘన్పూర్, శివునిపల్లి, నెమలిగొండ, పాముూరు మీదికొండ, కొత్తపల్లి గ్రామాలలో కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేస్తున్నారు అని అన్నారు. భారత రాష్ట్ర సమితి భారతీయ జనతా పార్టీకి డిపాజిట్ రాదని గ్రామాలకు వెళితే రెండు పార్టీలను నిలదీస్తున్నారని అన్నారు. సమావేశంలో కొలిపాక సతీష్, శ్రీనివాస్ రెడ్డి, మెట్టెలి రమేష్, రాంచందర్, శివ, అంబటి కిషన్ రాజ్, రమేష్, సురేష్ తదితరులు ఉన్నారు.




# ఎమ్మెల్సీ ఉపఎన్నిక నోటిఫికేషన్ రిలీజ్

- **ఈ నెల 9 వరకు నామినేషన్ల స్వీకరణ**
- **10న నామినేషన్ల పరిశీలన**
- **13 ఉపసంహరణకు చివరి తేదీ**
- **27న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్**

**హైదరాబాద్, మన చౌరాస్తా :** వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు గురువారం నోటిఫికేషన్ విడుదల అయింది. ఈ నెల 9 వరకు నామినేషన్ల స్వీకరణకు గడువు విధించారు. మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో నల్గొండ జిల్లా కేంద్రంలోని నామినేషన్ల స్వీకరణ జరుగుతుంది. ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా నల్గొండ జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా ములుగు జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారని ఎన్నికల కమిషన్ ప్రకటించింది. 10వ తేదీన నామినేషన్ల పరిశీలన, 13 వరకు ఉపసంహరణకు చివరి తేదీగా నిర్ణయించారు. మే 27న పోలింగ్ జరుగుతుంది. జూన్ 5న ఓట్ల లెక్కింపు చేస్తారు. జనగామ ఎమ్మెల్యే గా ఎన్నికైన పల్లా రాజేశ్వర్ రెడ్డి తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఈ ఉపఎన్నిక అనివార్యం అయింది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నను ఖరారు చేసిన సంగతి తెలిసిందే. ఆయన ప్రచారంలో దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు, ఎన్ఎస్ యూఐ కార్యకర్తలతో సమావేశం అవుతున్నారు. ఇక బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఇంకా అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. లోక్ సభ ఎన్నికల వేళ వచ్చిన పట్టభద్రుల ఉప ఎన్నిక సమరం ఆసక్తికరంగా ఉండబోతుంది. అయితే గత ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి రెండో స్థానంలో నిలిచిన తీన్మార్ మల్లన్న ఈసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగడంతో పోటీ రసవత్తంగా మారింది. అవతల పార్టీ అభ్యర్థులుగా ఎవరు బరిలో ఉన్నా.. మల్లన్నకే విజయవకాశాలు ఎక్కువని అంటున్నారు.



# తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా గెలిపించాలి

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని జనగామ జిల్లా తీన్మార్ మల్లన్న టీం సీనియర్ నాయకుడు తుప్పతి శ్రీనివాస్ అన్నారు. గురువారం ఉదయం తీన్మార్ మల్లన్నను అయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ జనగామ జిల్లా అంటే నాకు ఎనలేని ప్రేమ అని ఎమ్మెల్సీగా గెలవగానే జిల్లా లోని ప్రతి పట్టభద్రునికి అన్ని విధాలా అండగా ఉంటానని అయన తెలిపారని శ్రీనివాస్ పేర్కొన్నారు. గతంలో ప్రజా సమస్యల పై పోరాటం లో భాగంగా ఎన్నో కేసులను ఎదుర్కొని ఈ రోజు పట్టభద్రుల ఎమ్మెల్సీగా ముందుకు వస్తున్న తరుణం లో భారీ మెజారిటీతో మల్లన్నను గెలిపించాలని తుప్పతి శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో నాయకులు మచ్చ సందీప్, గుండె శ్రీశైలం, ఓరుగంటి ప్రసాద్ రెడ్డి, రాకేష్ రెడ్డి, రాజు పాల్గొన్నారు.

Local News



# కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

బచ్చన్నపేట, మన చౌరాస్తా : జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో తమ్మడపల్లి గ్రామ బీజేపీ బూత్ అధ్యక్షుడు గోలకొండ నాగరాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ మట్టి బాలరాజు, ఎండి ఇస్మాయిల్, యూత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు దొమ్మల చందు, అబ్బ సాని లక్ష్మణ్, మూల భరత్ రెడ్డి, పత్తి ప్రభాకర్ సీనియర్ కార్యకర్తలు రాజిరెడ్డి పాల్గొన్నారు.

# కడియం కావ్యకు అండగా నిలుద్దాం

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, మన చౌరాస్తా :** పార్లమెంట్ ఎన్నికల్లో పాలకుర్తి సత్తా చాటాలి, కడియం కావ్య అఖండగా ఉండాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు. పాలకుర్తి మండలం మైలారం, చెన్నూరు గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గురువారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత తనది, ఆగస్టు 15 వరకు రైతు రుణమాఫీ చేస్తామన్నారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే గ్రామాల , రాష్ట్ర అభివృద్ధి తుంగలోకి తొక్కుతారని తెలిపారు. రిజర్వాయర్ పనులు పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి ప్రతి ఎకరాకు సాగు మీరు అందించే బాధ్యత తీసుకుంటామన్నారు.

WANTED విలేకరులు కావలెను



www.manachourasta.com
మన చౌరాస్తా
The Complete News way



'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812



# దేశ సంపదను బిలీనియర్లకు దోచిపెట్టిన మోడీ

## – ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** గడిచిన పదేళ్లలో దేశ సంపదలో 70 శాతం ఆదాని, అంబానీ లాంటి బిలియనీర్లకు ప్రధాని మోడీ దోచి పెట్టారని అలాంటి వ్యక్తిని, బిజెపిని ఓడించాలని తెలంగాణ ప్రజా సంఘాలు, ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం, సామాజిక న్యాయాన్ని సాధించుకుందాం, కాంగ్రెస్ ను గెలిపిద్దాం అనే నినాదంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటనారాయణ మాట్లాడారు. దేశానికి దిశ నిర్దేషణ చేసే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా టిఆర్ఎస్, బిజెపి ప్రజల ఆర్థిక, విద్య, వైద్య, ఉపాధి, సామాజిక సమస్యలను చర్చించకుండా ఆర్థికేతర అంశాలను చర్చిస్తుందన్నారు. 2014లో అధికారం చేపట్టిన నరేంద్ర మోడీ ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పి ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చాడని ప్రశ్నించారు. జనగణన, కుల గణన చేయకుండా రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు బిజెపి కుట్ర పన్నుతుందన్నారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచి సామాన్యుడు నికర ఆదాయాన్ని మోడీ ప్రభుత్వం తగ్గించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సామాన్య ప్రజలకు మేలు జరుగుతుందని. రాహుల్ గాంధీ ప్రధాని అయితే కుల గణన, జన గణన చేసి జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని విద్యావంతులు, మేధావులు, విద్యార్థులు, యువకులు ఆలోచించి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పూలే ఆశయ సాధన కమిటీ చైర్మన్ సంగిని మల్లేశ్వరరావు, మంద వీరస్వామి, బీసీ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు రాచకొండ ప్రవీణ్ పాల్గొన్నారు.



# ఈవీఎంల ఎఫ్ఎల్‌సీని పరిశీలించిన కలెక్టర్

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) గోడౌన్లో ఈసీఐఎల్ నుంచి అదనంగా స్వీకరించిన 2200 బ్యాలెట్ యూనిట్ల మొదటి దశ తనిఖీ (ఎఫ్ఎల్‌సీ) ప్రక్రియను గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇంజనీర్ల ఆధ్వర్యంలో జరుగుతోందన్నారు. ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎఫ్ఎల్ సీకి సంబంధించిన వివరాలను ఇంజనీర్లు, అధికారులు, సాంకేతిక నిపుణులను అడిగి తెలుసుకున్నారు. ఈ మొదటి దశ తనిఖీలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.